# వాయిస్ టుడే

www.Voicetodaynews.com
https://epaper.voicetodaynews.com

జనగాత్రం - మననేత్రం

Follow



మంగళవారం, జనవరి 16, 2024



## నేడు సత్యసాయి జిల్లాలో ప్రధాని పర్యటన, నాసిన్ కేంద్రంలో కొత్త భవనాలు ప్రారంభించనున్న మోడీ



శ్రీ సత్యసాయి జిల్లాలో ప్రధాని నరేంద్ర మోడీ పర్యటించనున్నారు. గోరంట్ల మండలం పాలసముద్రం దగ్గర కొత్తగా నిర్మించిన నాసిన్ కేంద్రం లో నిర్మించిన క్యాంపస్ భవనాలను ప్రారంభించనున్నారు. ప్రధాని పర్యటనకు సంబంధించిన ఏర్పాట్లను అధికారులు ఇప్పటికే పూర్తి చేశారు. లేపాక్షిలోని వీరభద్ర స్వామి ఆలయాన్ని సందర్శించనున్నారు మోడీ. ప్రధాని పర్యటన నేపథ్యంలో జిల్లాలో మొత్తం ఆరు హెలిప్యాడ్లను అధికారులు ఏర్పాటు చేశారు. ఐదు వేల మందితో బందోబస్తు నిర్వహిస్తున్నారు. నాసిన్ కేంద్రంలో ప్రధాని మోడీ గంటన్నర పాటు ఉండనున్నారు. ఐఆర్ఎస్ కు ఎంపికైన అభ్యర్థులతో ఇంటరాక్ట్ అవుతారు.

## భక్తజన సంద్రంగా శబరిమల.. మకర జ్యోతిని దర్శించుకున్న భక్తులు



పతనంతిట్ట (కేరళ) కొండపై ఉన్న శబరిమల ఆలయానికి ఈరోజు భక్తులు పెద్ద ఎత్తున పోటెత్తి 'మకర జ్యోతి(%మీుఝిుతీఝ జీఎశీప్త్రఱ%)' దర్శనం చేసుకున్నారు. స్వామియే శరణం అయ్యప్ప అంటూ భక్తుల నామస్మరణతో ఆ ప్రాంతం మొత్తం మార్మోగిపోయింది. జ్యోతి దర్శనం కోసం లక్షలాది మంది భక్తులు తరలివచ్చారు. శబరిమలకు 4 కిలోమీటర్ల దూరంలోని పొన్నంబలమేడుకు సాయంత్రం 6 నుంచి 8 గంటల మధ్య మకర జ్యోతి కనిపించింది. జ్యోతి దర్శనం కోసం తెలుగు రాష్ట్రాలతోపాటు అనేక ప్రాంతాల్లో ఉన్న అయ్యప్పమాల ధరించిన భక్తులతోపాటు అనేక మంది తరలివెళ్లారు. మకరజ్యోతి దర్శనం కోసం లక్ష మంది భక్తులు తరలివస్తుండటంతో చూసేందుకు 10 వ్యూపాయింట్లను అక్కడి ప్రభుత్వం ఏర్పాటు చేసింది. పులిమేడు, పరుంతుంపర, పాంచాలిమేడులో కూడా దర్శన సౌకర్యాలు ఏర్పాటు చేశారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా వివిధ ప్రాంతాల్లో ఎనిమిది మంది డీఎస్పీల ఆధ్వర్యంలో 1400 మంది పోలీసులతో బందోబస్తు ఏర్పాటు చేశారు. అయితే మకర జ్యోతి దక్షిణాది ప్రజలలో గొప్ప ప్రాముఖ్యతను కలిగి ఉంది. మకరజ్యోతిని దర్శించుకుంటే అదృష్టం, మంచి ఆరోగ్యం, శ్రేయస్సు లభిస్తుందని ఎక్కువ మంది నమ్ముతారు.

# ఢిల్లీ లిక్కర్ స్కామ్‌లో ఎమ్మెల్సీ కవితకు మరోసారి ఈడీ నోటీసులు

హైదరాబాద్: బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితకు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరక్టరేట్ మరోసారి నోటీసులు జారీ చేసింది. దేశ వ్యాప్తంగా పలు రాష్ట్రాల్లో సంచలనం రేపిన ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో ఎమ్మెల్సీ కవితను ఈడీ మరోసారి విచారించనుంది. అందులో భాగంగా మాజీ సీఎం కేసీఆర్ కూతూరు, ఎమ్మెల్సీ కవితకు ఈడీ సమన్లు జారీ చేసింది. ఢిల్లీలోని ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ కార్యాలయంలో మంగళవారం (జనవరి 16)న విచారణకు రావాలని కవితకు జారీ చేసిన నోటీసులలో ఈడీ పేర్కొంది.

ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ సహా ఆమ్ ఆద్మీ పార్టీ నేతల మెడకు చిక్కుకున్న ఈ ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో ఎమ్మెల్సీ కవితను ఈడీ పలుమార్లు విచారించింది. తెలంగాణ ఎన్నికల సమయంలో కవితను అరెస్ట్ చేస్తారని సైతం ప్రచారం జరిగింది. కానీ విచారణలో భాగంగా కవిత ఈడీ అధికారులకు సహకరించి, వారు అడిగిన ప్రశ్నలకు సమాధానం ఇచ్చారు. ఈడీ ఆదేశాల మేరకు ఆమె వినియోగించిన ఫోన్లు, ఇతర పరికరాలు సైతం సబ్మిట్ చేయడం తెలిసిందే. చాలా రోజుల విరామం తర్వాత ఢిల్లీ లిక్కర్ కేసులో విచారణకు హాజురు కావాలని కవితకు ఈడీ సమన్లు జారీ చేయడం తెలంగాణ రాజకీయాల్లో హాట్ టాపిక్ గా మారింది.

### గత మార్చి నెల నుంచి లిక్కర్ కేసులో కవిత



గత మార్చి నెలలో ఢిల్లీ లిక్కర్ కేసులో కవిత ఈడీ విచారణకు పలుసార్లు హాజరైంది. ఈడీ ఆఫీసులో మహిళల విచారణ సీఆర్పీసీకి విరుద్ధం అంటూ అప్పటి నుంచి కవిత చెబుతూ వస్తున్నారు. దీనిపై అప్పుడే ఆమె సుప్రీంకోర్టును ఆశ్రయించారు. నళిని చిదంబరం తరహాలో ఇంటి వద్దే ఈడీ తనను విచారణ చేయాలని కవిత కోరుతున్నారు. ఈ క్రమంలో ఈడీ లాంటి దర్యాప్తు సంస్థల తీరును తప్పుబడుతూ ఆమె సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ఇటీవల మళ్లీ ఈడీ ఆఫీసులో విచారణకు రావాలని నోటీసులు జారీ అవడంతో ఆమె సుప్రీంను ఆశ్రయించారు. ఆప్, వైసీపీ నేతలతో పాటు కవిత ఈ కేసులో విచారణను ఎదుర్కొన్నారు.

### కేజ్రీవాల్‌కు నాలుగోసారి సమన్లు జారీ

ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ కు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ శనివారం నాలుగోసారి సమన్లు?జారీ చేసింది. ఢిల్లీ ఎక్సైజ్ పాలసీ కేసులో ప్రశ్నించేందుకు ఈడీ ఆయనకు నోటీసులు?జారీ చేసింది. ఢిల్లీ మద్యం కుంభకోణం కేసులో విచారణ నిమిత్తం జనవరి 18న ఈడీ కార్యాలయానికి హాజరు కావాలని కేజ్రీవాల్‌కు సూచించింది. ఇప్పుడు ఆప్ జాతీయ సమన్వయకర్త నాలుగోసారి విచారణకు హాజరవుతారో లేదో చూడాలి.

### మూడుసార్లు కేజ్రీవాల్ గైర్హాజరు

మద్యం కుంభకోణం కేసులో ఇప్పటికే కేజ్రీవాల్‌ను సీబీఐ విచారించింది. గత ఏడాది ఏప్రిల్‌లో ఆయనను 9 గంటల పాటు ప్రశ్నించింది. అనంతరం పలు సార్లు ఈడీ నుంచి కేజ్రీవాల్‌కు సమన్లు వచ్చాయి. నవంబర్ 2, డిసెంబరు 21న విచారణకు హాజరుకావాలని ఈడీ సమన్లు జారీ చేసింది. కానీ ఈ విచారణలకు ఆయన హాజరు కాలేదు. రెండు నోటీసుల తర్వాత జనవరి 3న విచారణకు విచారణకు రావాలని నోటీసులు జారీ చేసింది. వాటిని ఏమాత్రం పట్టించుకోని కేజ్రీవాల్, బిజీ షెడ్యూల్ కారణంగా విచారణకు రాలేకపోతున్నట్లు ఈడీకి సమాచారం ఇచ్చారు.



## అనంతగిరి పర్యాటక అభివృద్ధికి రూ.100 కోట్లు

### కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి

హైదరాబాద్ మహానగరానికి కూతవేటు దూరంలో ఉన్న వికారాబాద్ జిల్లా అనంతగిరిని పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేసేందుకు నేతలు, అధికారులు నిర్ణయించారు. ఈ మేరకు రూ.100కోట్లు మంజూరు చేస్తున్నట్లు కేంద్ర పర్యాటక శాఖ మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. అనంతగిరి అనంత పద్మనాభ స్వామిని దర్శించుకున్న అనంతరం ఆయన ధారూర్ మండలం కోట్ పల్లి ప్రాజెక్టులో బోటింగ్ లో పాల్గొన్నారు. కేంద్ర ప్రభుత్వ నిధులతో హైదరాబాద్ కు అత్యంత దగ్గరగా ఉన్న అనంతగిరిని పర్యాటక అభివృద్ధి చేస్తామని కేంద్ర మంత్రి వెల్లడించారు. రాబోయే రోజుల్లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి ప్రైవేట్ పెట్టుబడులను ప్రోత్సహించి మరింత అభివృద్ధి చేస్తామని వెల్లడించారు.

పర్యాటక రంగం అభివృద్ధికి భారతదేశంలో ఉన్నన్ని సౌకర్యాలు మరే దేశంలోనూ లేవని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. ప్రభుత్వ పరంగానే కాకుండా పర్యాటక రంగాన్ని ప్రైవేట్ సెక్టార్ కింద అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వ పాలసీ రూపొందించామన్నారు. మన రాష్ట్రంలో టూరిజం అభివృద్ధి చెందే అవకాశాలు చాలా ఎక్కువగా ఉన్నాయని, తక్కువ పెట్టుబడితో ఎక్కువ ఉపాధి అవకాశాలు లభిస్తాయని తెలిపారు.

## దావోస్ తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి

**రేవంత్ రెడ్డి తెలంగాణ సీఎంగా తొలి విదేశీ పర్యటనకు వెళ్లారు. దావోస్ లో ప్రపంచ ఆర్థిక సదస్సుకు హాజరైన రేవంత్ రెడ్డి ఫొటోలు వైరల్ అవుతున్నాయి.**






### జ్యూరిచ్ ఎయిర్‌పోర్ట్‌లో సీఎం రేవంత్ రెడ్డి టీమ్‌కు ఘన స్వాగతం

ప్రపంచ ఆర్థిక సదస్సులో పాల్గొనడానికి సీఎం రేవంత్ రెడ్డి స్విట్జర్లాండ్ లోని దావోస్ కు వెళ్లారు. జ్యూరిచ్ విమానాశ్రయంలో పలువురు ప్రముఖులను కలిశారు.

### ఈడీ నోటీసులపై ట్విస్ట్, విచారణకు హాజరు కావడం లేదని కవిత లేఖ

హైదరాబాద్: ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో విచారణను వేగవంతం చేసింది ఎన్‌ఫోర్స్ మెంట్ డైరెక్టరేట్. ఈ క్రమంలో కవితకు ఈడీ సమన్లు జారీచేసింది. జనవరి 16న విచారణకు హాజరు కావాలని నోటీసులలో పేర్కొంది. అయితే ఈడీ విచారణకు మంగళవారం (జనవరి 16న) హాజరు కావడం లేదంటూ ఎమ్మెల్సీ కవిత ఈడీకి లేఖ రాశారు. ఈ మెయిల్ ద్వారా ఈడీ అధికారులకు కవిత ముందస్తుగా సమాచారం ఇచ్చారు. సుప్రీంకోర్టులో ఈ కేసు పెండింగ్‌లో ఉందని ఈడీకి ఆమె గుర్తుచేశారు.




వాయిస్ టుడే
హైదరాబాద్
మంగళవారం, 16 జనవరి, 2024

# సంక్రాంతి పండగ అంటేనే కుటుంబ సభ్యులను ఏకం చేసే పండగ







## సంక్రాంతి అనుబంధాల రంగవల్లులు... భోగి మంటలు

కామారెడ్డి బ్యూరో జనవరి 15 వాయిస్ టుడే: సంక్రాంతి పండగ అంటేనే కుటుంబ సభ్యులను అందరిని  ఏకం చేస్తూ, పిండి వంటలు, వారికి సాయంగా ఇతర కుటుంబీకులు బాధ్యతలు పంచుకుంటారు. పుట్టి పెరిగిన ఊరును వదిలి ఉద్యోగాల పేరున వలస వెళ్లిన వారు పల్లెలకు వస్తూ కుటుంబాలను, కుటుంబీకులను తల్లిదండ్రులతో ఆప్యాయంగా సంబరాలలో మునిగితేలుతుంటారు, సంక్రాంతి వచ్చిందంటే మహిళలకు ముగ్గులు అంటే భలే ఇష్టం. సంక్రాంతికి కామారెడ్డి జిల్లాలో ప్రజలు భోగి, కనుమ, సంక్రాంతి పండగలను అత్యంత సంబరంగా నిర్వహించారు. మహిళలు, పిల్లలు వేకువ జామున వాకిళ్ల ముందు ముగ్గులు వేసి భోగి మంటలు వేశారు. పెద్దలు చిన్నారులకు భోగి పనులు పోసి ఆశీర్వదించారు. చిన్న, పెద్ద ఉత్సాహంగా గాలిపటాలను ఎగరవేసి ఇంటిల్లిపాది సంతోషంగా గడిపారు. కామారెడ్డి జిల్లాలో, కామారెడ్డి నియోజకవర్గ, ఎల్లారెడ్డి, బాన్సువాడ, జుక్కల్, నియోజకవర్గాలలో సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు, కామారెడ్డి జిల్లా కేంద్రంలో విద్యానగర్, అశోక్ నగర్, కలెక్టరేట్, గోదాం రోడ్డు ప్రాంతాల్లో మహిళలు వేకువ జామున లేచి ముగ్గులు వేస్తూ ముస్తాబు చేశారు. దోమకొండ మండలం గొట్టుముక్కల గ్రామంలో మున్నూరు కాపు కాలనీలో చిన్నారులు, భరతనాట్యంలో శిక్షణ పొందుతూ సంక్రాంతికి ఇంటి ముందు చూడ చక్కని ముగ్గులు వేస్తూ మురిసిపోతున్నారు









## గవర్నర్ తమిళిసై నివాసంలో ఘనంగా సంక్రాంతి సంబురాలు



చెన్నై: తెలంగాణ గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ సంక్రాంతి సంబురాల్లో పాల్గొన్నారు. తమిళనాడు రాజధాని చెన్నైలోని తన నివాసంలో సంక్రాంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. వేడుల్లో పాల్గొన్న తమిళిసై.. తన భర్తతో కలిసి కట్టెల పొయ్యిపై పాయసం వండారు. ప్రత్యేకంగా అలంకరించిన కుండలో బియ్యం, బెల్లం వేసి పాయసాన్ని కలియబెట్టారు. అనంతరం అక్కడున్నవారికి దానిని వడ్డించారు.

## ఏపీ పీసీసీ చీఫ్ పదవికి గిడుగు రుద్రరాజు రాజీనామా, షర్మిలకు లైన్ క్లియర్!



ఏపీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష పదవికి గిడుగు రుద్రరాజు రాజీనామా చేశారు. తన రాజీనామా లేఖను ఏఐసీసీ చీఫ్ మల్లికార్జున ఖర్గేకు గిడుగు రుద్రరాజు అందజేశారు. దీంతో వైఎస్ షర్మిల ఏపీ పీసీసీ చీఫ్ గా బాధ్యతలు చేపట్టడానికి మార్గం సుగమం అయింది. ఒకటి లేదా రెండు రోజుల్లో ఏపీ పీసీసీ చీఫ్ గా వైఎస్ షర్మిలను ప్రకటించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. భారత్ జోడో న్యాయ యాత్రలో ఆదివారం (జనవరి 14) మణిపూర్‌లో పాల్గొన్న వైఎస్ షర్మిలకు పీసీసీ అధ్యక్ష పదవిపై ఖర్గే స్పష్టత ఇచ్చినట్లు సమాచారం. ఏఐసీపీ ఆదేశం మేరకే ఏపీ పీసీసీ చీఫ్ గా గిడుగు రుద్రరాజు తప్పుకున్నట్లు తెలుస్తోంది.

గిడుగు రుద్రరాజు అమలాపురానికి చెందిన వారు. ఈయన మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డికి, కేవీపీ రామచంద్రరావుకి సన్నిహితంగా ఉండేవారు. 2005 నుంచి 2007 వరకు వైద్య ఆరోగ్య శాఖ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ ఛైర్మన్‌గా ఉండేవారు. 2007 నుంచి 2011 వరకు ఎమ్మెల్సీగా కాంగ్రెస్ లో కొనసాగారు. 2012లో ఈయనకు కాంగ్రెస్ పార్టీ ఉత్తర్ ప్రదేశ్ ఎన్నికల పరిశీలకుడిగా బాధ్యతలు అప్పగించింది. ఆ తర్వాత ఏపీ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీగా పనిచేశారు.



# కేటీఆర్ వల్లే పండుగ రోజు ప్రెస్ మీట్ పెట్టా

## - మంత్రి జూపల్లి సీరియస్




గత డిసెంబర్‌లో కొల్లాపూర్‌లో జరిగిన మల్లేష్ యాదవ్ అనే వ్యక్తి హత్య గురించి మంత్రి జూపల్లి క్రిష్ణారావు స్పందించారు. ఆయన తన బంధువుల చేతిలో హత్యకు గురయ్యాడని.. వ్యక్తిగత కారణాలు, భూ తగాదాల వల్ల అయిన వారే అతణ్ని హత్య చేశారని చెప్పారు. ఎన్నికలు అయ్యాక ఇప్పుడు ఆ ఘటనను తెర మీదికి ఎందుకు తీసుకు వచ్చారని ప్రశ్నించారు. అతణ్ని హత్య చేసిన నిందితులను శిక్షిస్తామని తాము ముందే చెప్పామని గుర్తు చేశారు. ఇప్పటికే పోలీసులు ఈ కేసుకు సంబంధించి నిందితులను అరెస్టు చేసినట్లు వెల్లడించారు.

ఈ విషయంపైనే మాజీ మంత్రి కేటీఆర్‌పై మంత్రి జూపల్లి క్రిష్ణారావు సీరియస్ అయ్యారు. సంక్రాంతి రోజున కేవలం కేటీఆర్ కారణంగానే తాను ప్రెస్‌మీట్ పెట్టాల్సి వచ్చిందని అన్నారు. ఈ కేసు విషయంలోనే కేటీఆర్‌కు మంత్రి జూపల్లి స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. ఆయన నిజానిజాలు తెలుసుకుని మాట్లాడాలని చెప్పారు. మంత్రి జూపల్లి క్రిష్ణారావు సోమవారం (జనవరి 15) సెక్రటేరియట్‌లో ప్రెస్ మీట్ నిర్వహించారు. కొల్లాపూర్ లో బీఆర్ఎస్ పాలనలో చాలా మందిని హత్యలు చేశారని ఆరోపించారు. ఇప్పుడు చేయని వాటికి చేశానని తనపై బురద చల్లుతున్నారని అన్నారు. తన ప్రతిష్టకు భంగం కలిగించే విధంగా కేటీఆర్ మాట్లాడుతున్నారని అన్నారు.

మల్లేష్ యాదవ్ హత్య గురించి మాట్లాడుతూ.. మల్లేష్ యాదవ్ బీజేపీ మద్దతుదారుడని.. కానీ అసెంబ్లీ ఎన్నికల ముందు ఆయన బీఆర్ఎస్ పార్టీలో చేరారని గుర్తు చేశారు. ఎన్నికల కోసం కేటీఆర్ స్థాయి మరిచి మాట్లాడుతున్నారని అన్నారు. గతంలో కాంగ్రెస్ సర్పంచ్.. బీఆర్ఎస్ పార్టీలో చేరడం లేదని ఆయనను హత్య చేశారని జూపల్లి ఆరోపించారు. తన నియోజకవర్గంలో జెడ్పీటీసీ హనుమంత్ నాయక్, సర్పంచ్‌లపై అక్రమ కేసులు పెట్టారని కూడా జూపల్లి ఆగ్రహం వ్యక్తం చేశారు. 1999 నుంచి తాను ఎన్నికల్లో పోటీ చేస్తున్నానని అన్నారు. అప్పటి నుంచి ఇప్పటి వరకు ఎన్నికల్లో తన మెజార్టీ పెరుగుతూనే ఉందని.. తాను ఎప్పుడూ విలువలతో కూడిన రాజకీయాలు చేస్తాను అంటూ వ్యాఖ్యలు చేశారు. గతంలో తన నియోజకవర్గంలో హత్యలపై సాక్ష్యాధారాలతో సహా డీజీపీకి అందించానని గుర్తు చేశారు. అయినా అప్పుడు ఎవరూ పట్టించుకోలేదని ఆరోపించారు. కొండగట్టు దుర్ఘటనలో 60 మంది చనిపోతే బీఆర్ఎస్ వారు వెళ్లి కనీసం పరామర్శించలేదని గుర్తు చేశారు. నడిరోడ్డుపై లాయర్ వామనరావు దంపతుల హత్య, మరియమ్మ ఘటన, దిశ ఘటన లాంటి ఎన్నో ఉదంతాలు బీఆర్ఎస్ పాలనలో మచ్చుగా ఉన్నాయని అన్నారు.

నాగర్ కర్నూలు జిల్లా పెద్దకొత్తపల్లి మండలం గంట్రావ్ పల్లి గ్రామంలో మల్లేశ్ యాదవ్ అనే వ్యక్తి ఇటీవల హత్యకు గురయ్యారు. ఆ కుటుంబాన్ని మాజీ మంత్రి కేటీఆర్ పరామర్శించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. హత్యా రాజకీయాలు మంచివి కావని ఆరోపించారు. అయితే, మల్లేశ్ హత్యను రాజకీయం చేస్తున్నారని.. ఆ ఘటనతో తనకు ఎలాంటి సంబంధం లేదని మంత్రి జూపల్లి ఆగ్రహం వ్యక్తం చేశారు. తాజాగా మంత్రి కేటీఆర్ తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు.

## రికార్డు స్థాయిలో ఆర్టీసీకి ఒక్క రోజే రూ. 12 కోట్ల ఆదాయం



హైదరాబాద్ : సంక్రాంతి పండుగ సందర్భంగా ప్రజలు భారీ సంఖ్యలో తమ సొంతూళ్లకు తరలివెళ్లారు. విద్యాసంస్థలకు సెలవులు ప్రకటించడంతో విద్యార్థులు కూడా వెళ్లిపోయారు. ప్రజలు తమ సొంతూళ్లకు వెళ్లేందుకు టీఎస్ ఆర్టీసీ బస్సులను వినియోగించుకున్నారు. 13వ తేదీన 52.78 లక్షల మంది ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించారు. దీంతో ఆర్టీసీకి ఆ ఒక్కరోజే రికార్డు స్థాయిలో రూ. 12 కోట్ల ఆదాయం వచ్చినట్లు అధికారులు వెల్లడించారు. మరో వైపు మహిళలకు జారీ చేసే జీరో టికెట్లు 9 కోట్లు దాటినట్లు తెలిపారు. ఈ నెల 11న 28 లక్షల మంది, 12న 28 లక్షల మంది, 13న 31 లక్షల మంది ఉచిత ప్రయాణాన్ని వినియోగించుకున్నట్లు పేర్కొన్నారు. పండుగ సమయంలో ప్రయాణించే మహిళల సంఖ్య భారీగా పెరిగే అవకాశం ఉంటుందని ముందే గ్రహించిన ఆర్టీసీ.. అందుకు తగ్గ ప్రణాళికలు సిద్ధం చేసింది. ముందుగా 4,484 ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేయాలని భావించింది. కానీ ప్రయాణికుల రద్దీ ఎక్కువగా ఉండటంతో ఈ నెల 11, 12, 13 తేదీల్లోనే 4,400 ప్రత్యేక బస్సులను నడిపినట్లు అధికారులు తెలిపారు. ఇప్పటి వరకు మొత్తంగా 6,261 ప్రత్యేక బస్సులను నడిపినట్లు వివరించారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా ప్రయాణికుల్ని వారి గమ్యస్థానాలకు చేర్చినట్లు అధికారులు స్పష్టం చేశారు.

## ఇద్దరు తెలంగాణ అధికారులకు ఐఏఎస్ హోదా

రాష్ట్రానికి చెందిన ఇద్దరు స్టేట్ సర్వీస్ అధికారులు ఐఏఎస్ హోదా పొందారు. నాన్ రెవెన్యూ కోటాలో ఇద్దరు అధికారులకు ఐఏఎస్ హోదా కల్పిస్తూ కేంద్రం నిర్ణయం తీసుకుంది. కె.సీతాలక్ష్మీ, జి.ఫణీందర్‌రెడ్డిలను ఐఏఎస్‌లుగా నియమిస్తూ సోమవారం కేంద్రం నోటిఫికేషన్ విడుదల చేసింది.

## విద్యుత్ తీగల్లో చిక్కుకున్న గాలిపటం.. తీసేందుకు యత్నించగా వ్యక్తి మృతి



సంగారెడ్డి : సంగారెడ్డి జిల్లాలో సంక్రాంతి పండుగ వేళ విషాదం నెలకొంది. సంక్రాంతి పండుగను పురస్కరించుకొని ఝరాసంగం మండలం పొట్‌పల్లిలో పతంగులు ఎగురవేశారు. అయితే ఓ గాలిపటం విద్యుత్ తీగల్లో చిక్కుకుంది. ఆ గాలి పటాన్ని తీసేందుకు శివకుమార్ అనే వ్యక్తి యత్నించాడు. దీంతో విద్యుత్ షాక్‌కు గురయ్యాడు. జహీరాబాద్ ఆస్పత్రికి తరలిస్తుండగా శివకుమార్ మృతి చెందాడు. మృతుడి నివాసంలో విషాదఛాయలు అలుముకున్నాయి. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

# ప్రధానమంత్రి జన్ మన్ పథకం ద్వారా గిరిజనుల అభివృద్ధి: జిల్లా కలెక్టర్



కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి, జనవరి15, (వాయిస్ టుడే) : కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా అమలు చేస్తున్న ప్రధానమంత్రి జనజాతి ఆదివాసి న్యాయ మహా అభియాన్ (జన్ మన్) పథకం ద్వారా గిరిజనుల అభివృద్ధికి కృషి చేయడం జరుగుతుందని కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కలెక్టర్ బొర్కడే హేమంత్ సహదేవరావు అన్నారు. సోమవారం దేశవ్యాప్తంగా ప్రధానమంత్రి జన్ మన్ పథకం ప్రారంభోత్సవంలో భాగంగా జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి జిల్లా అదనపు కలెక్టర్లు దీపక్ తివారి, దాసరి వేణు, జిల్లా అధికారులు, జిల్లాలోని ఆదివాసులు, గిరిజనులు పాల్గొన్నారు. దేశ ప్రధాని చేతుల మీదుగా కార్యక్రమం ప్రారంభించిన అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గిరిజనుల అభివృద్ధి కోసం 24 వేల కోట్ల రూపాయలతో ప్రధానమంత్రి జన్ మన్ కార్యక్రమం రూపొందించడం జరిగిందని, దేశంలోని 15 రాష్ట్రాలలో గల 22 వేల గ్రామాలను గుర్తించి 39 లక్షల గిరిజన కుటుంబాలకు మౌలిక సదుపాయాలు కల్పించేందుకు కార్యాచరణ రూపొందించడం జరిగిందని తెలిపారు. పక్కా ఇళ్ల నిర్మాణం కోసం లక్ష మంది లబ్ధిదారులకు వారి బ్యాంకు ఖాతాలలోకి నేరుగా అవసరమైన డబ్బులు జమ చేయడం జరుగుతుందని, 1000 కిలోమీటర్ల విస్తీర్ణంలో రోడ్ల నిర్మాణం, 27 వేల ఇండ్లకు నల్ల కనెక్షన్లు, 503 గ్రామాలకు మొబైల్ టవర్స్, 300 గ్రామాలకు విద్యుత్ కనెక్షన్లు, 10 వేల మందికి కిసాన్ క్రెడిట్ కార్డులు, 5 లక్షల విలువ గల ఉచిత వైద్య సదుపాయం కొరకు ఆయుష్మాన్ భారత్ హెల్త్ కార్డులను గిరిజన ఆదివాసీలకు అందించడంతో పాటు అవసరమైన ఆధార్ కార్డులు, కుల ధ్రువీకరణ పత్రాలు అందించడం జరుగుతుందని అన్నారు. రాష్ట్రంలో 468 గ్రామాలను గుర్తించి అందులో 55 వేల మంది గిరిజనులకు ఈ కార్యక్రమం ద్వారా లబ్ధి చేకూర్చడం జరుగుతుందని, గిరిజనుల ఆర్థిక అభివృద్ధి కోసం ప్రత్యేక జాబ్ మేళాలు నిర్వహించి వారి అర్హతల మేరకు ఉద్యోగ అవకాశాలు కల్పించడం జరుగుతుందని అన్నారు. జిల్లాలోని 149 ఆవాసాలలో సురక్షితమైన గృహనిర్మాణం, స్వచ్ఛమైన తాగునీరు, పారిశుధ్యం, మెరుగైన విద్య, ఆరోగ్యం- పోషకాహారం, విద్యుత్, రహదారులు, టెలికాం కనెక్టివిటీ వంటి ప్రాథమిక సౌకర్యాలను అందించడం జరుగుతుందన్నారు. వెనుకబడిన గిరిజన పివిటిజి కుటుంబాలు సామాజిక-ఆర్థిక పరిస్థితులను మెరుగు పరచడం, స్థిరమైన జీవనోపాధి అవకాశాలు కల్పించడం జరుగుతుందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న సంక్షేమ అభివృద్ధి పథకాలు అర్హులకు అందేలా పటిష్ట చర్యలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్య క్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పతంగులు ఎగరావేసిన అర్బన్ MLA ధన్ పాల్ సూర్యనారాయణ



నిజామాబాదు: నగరం లోని సంజీవయ్య కాలనీ ఎల్లమ్మ గుడి దగ్గర స్థానిక యువకులతో కలసి అర్బన్ MLA ధన్ పాల్ సూర్యనారాయణ పతంగులు ఎగరావేశారు ఈ సందర్బంగా అర్బన్ MLA సూర్యనారాయణ మాట్లాడుతూ సంక్రాంతి పండుగ వచ్చింది అంటేనే నాకు చిన్న నాటి న్యాపకాలు గుర్తుకు వస్తాయి అన్నారు చిన్నతనం లో ఇదేవిధమైన నాతోటి స్నేహితులతో కలిసి పతంగులు ఎగిరే వేసే వాడిని అని అన్నారు ఇప్పుడు కూడా అదే విధమైన ఆనందం ఉంది అన్నారు ప్రజల కోరుకునేది ఒకటే దయచేసి ఎవరూ కూడా చైనా మాంజలు వాడకుండా ఉండాలని అన్నారు ప్రజలంతా ఆనందంగా సంతోషంగా పండుగ ను జరుపుకోవాలని పిలుపునిచ్చారు ఈ సందర్బంగా కొద్దీ సేపు అక్కడి యువత తో పతంగులు ఎగరావేయడం తో అక్కడి ప్రజలు సంతోషాన్ని వ్యక్తం చేశారు ఈ కార్యక్రమం లో మున్సిపల్ ఫ్లోర్ లీడర్ గోపిడి స్రవంతి రెడ్డి,నాగోళ్ళ లక్ష్మి నారాయణ, మాస్టర్ శంకర్, గంగోనె రాకేష్, బొట్టు వెంకటేష్, టెంట్ హౌస్ శ్రీనివాస్, మురళి కృష్ణ,ఇల్లేందుల ప్రభాకర్,మహేష్,శివునూరు భాస్కర్, హరీష్ రెడ్డి బీజేపీ నాయకులు డివిజన్ నాయకులు పాల్గొన్నారు



## క్రికెట్ టోర్నమెంట్‌లో విజేతలకు బహుమతి అందజేసిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ఖాజా మైనోద్

వాయిస్ టుడే మహబూబ్ నగర్ జిల్లా: నవాబు పేట్ మండలం కొల్లూరు గ్రామపంచాయతీ బట్టువాని పల్లి తాండ సంక్రాంతి పండుగను పురస్కరించుకొని మూడు రోజులుగా బిపిఎల్ సీజన్ 4 క్రికెట్ టోర్నమెంట్ లో కింగ్స్ టీం విజేతగా నిలిచింది. మొదటి బహుమతికి 20వేల రూపాయలతో పాటు మెమొంటోను అందజేయడం జరిగింది. రెండవ బహుమతి సన్ రైసింగ్ టీము విజయం సాధించింది. రెండో బహుమతి 10,000 రూపాయలతో పాటు మెమొంటోను అందజేయడం జరిగింది. మొదటి బహుమతి జడ్చర్ల ఎమ్మెల్యే అనురుద్ రెడ్డి అందజేశారు , రెండవ బహుమతి కొల్లూరు రాజు అందజేశారు. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు మాన్య నాయక్, వెంకట్రావు, సక్రు నాయక్, తారా సింగ్, నాను లాల్ , బాభ్య నాయక్,కృష్ణ గౌడ్, పాండు నాయక్, రవీందర్, పాండు నాయక్ భాస్కర్ నాయక్, రాం చందర్ నాయక్,డు వ్వ పండు నాయక్,రవి నాయక్, క్రికెట్ టోర్నమెంట్ అసోసియేషన్ నెంబర్ పాల్గొన్నారు.



## నవాబు పేట్‌లో ఘనంగా రథోత్సవాలు

వాయిస్ టుడే మహబూబ్ నగర్ జిల్లా: నవాబుపేట్ మండల కేంద్రంలో శ్రీశ్రీ అంజనేయ స్వామి ఆలయం ఆధ్వర్యంలో సోమవారం రథోత్సవాలు ప్రారంభించారు మండలంలోని గ్రామాలు అధిక సంఖ్యలో పాల్గొని రామ నామం జపించుకుంటూ గోవిందా నామ స్వరంతో ఘనంగా జరుపుకున్నారు ఈ రథోత్సవంలో గ్రామస్తులు గ్రామ పెద్దలు యువకులు మహిళలు బ్యాండ్ భజంత్రీలతో ఘనంగా ఊరేగింపు నిర్వహించారు ఈ నవాబు పేట్ పోలీస్ శాఖ పాసిస్తా బందోబస్తు ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమానికి మండల నాయకులు ప్రజాపతి విధులు పాల్గొన్నారు.

# బీసీ కుల గణన వెంటనే చేపట్టాలి

### అధిక జనాభా ఉన్న బీసీ వర్గాలను ఎందుకు గణన చేపట్టలేకపోతున్నారు...?

నిర్మల్ జిల్లా వాయిస్ టుడే ప్రతినిధి జనవరి 15: నిర్మల్ జిల్లా భైంసా పట్టణంలో ఏర్పాటు చేసిన సమావేశంలో నిర్మల్ జిల్లా బీసీ సంఘ ప్రధాన కార్యదర్శి గురు ప్రసాద్ మాట్లాడుతూ. భారతదేశ రాజకీయాల్లోనే అత్యధిక శాతం ఉన్న బిసి కులాల లెక్కలు చేపట్టకపోవడం గత ప్రభుత్వాల అలసత్వానికి నిదర్శనమని. గత ప్రభుత్వాలు ఎన్నోసార్లు చేపడతామని చెప్పినప్పటికీ చేయకుండా కాలయాపన చేశారని దీన్ని కొంతమంది విద్యావంతులు సుప్రీంకోర్టులో తీసుకువెళ్లి సవాల్ చేసి అక్కడ కూడా ధర్మసనం కులగన లెక్కలు చేపట్టాలని ఆనాటి ధర్మాసనం చెప్పిందని అయినప్పటికీ ఇంకా కాలయాపన చేస్తూ కాలం వెళ్లదీస్తున్నారని ద్వజమెత్తారు ప్రభుత్వం దగ్గర ఆధార్ కార్డుకు సంబంధించిన ప్రతి ఒక్క లెక్కలు ఉన్నప్పటికీ ఎందుకు చేయడం లేదు అని ప్రశ్నించారు.? ప్రభుత్వాలు ఎస్సీ సబ్ ప్లాన్లు మైనార్టీ సబ్ ప్లాన్లు పెట్టారే తప్ప బీసీలకు సంబంధించి ఎలాంటి పథకాలు తీసుకురాకపోవడం ఆ యొక్క వర్గాన్ని వెనుకకు లాగుతుందని ఇప్పటికైనా వెనుకబడిన బీసీలను ప్రభుత్వాలు వెంటనే కులగలను చేపట్టి ఆదుకోవాలని కోరారు.. కొన్ని వర్గాలకు ఏదో ఒక స్కీం కింద ఎంతో కొంత ముట్టజెప్పి ఆ వర్గానికి న్యాయం చేశామని గొప్పలు చెప్పుకోవడం తప్ప ఆ వర్గాల్లో వెనుకబాటుతనాన్ని పోగొట్టే ప్రయత్నాలు మాత్రం ఏ ప్రభుత్వాలు చేయకపోవడం చాలా బాధాకరం ఇప్పటివరకు ఇంకా వెనుకబాటుకు గురికవడం గత ప్రభుత్వాల వైఫల్యం అని చెప్పవచ్చు.కులాల వారీగా వారి లెక్కలు తీయడంలో తప్పులేదు కానీ లెక్కల చాటున రాజకీయం చేయకుండా వారికి న్యాయం చేసే విధంగా ప్రస్తుత రాజకీయ నాయకులు



ఆలోచించాలి. బీసీలకు కుల గణన చేపడితే ఎవరికి ఎలాంటి నష్టం జరగదు. కానీ దీన్ని రాజకీయం చేస్తూ కొన్ని పార్టీలు వారి స్వలాభం కోసం వాడుకుంటున్నారు. దేశంలో ఉన్న ప్రధాని కూడా బీసీ వర్గానికి చెందిన వ్యక్తి అయి ఉండి గత పది సంవత్సరాలుగా కాలయాపన చేయడం ఆ వర్గానికి అన్యాయం చేసినట్టేనని ఇప్పటికైనా బిసి కుల గణన చేపట్టి ఆ వర్గాలకు న్యాయం చేయాలని కోరారు.ఇలాంటి కొన్నిసందర్భాల్లో మధ్యప్రదేశ్లో కావచ్చు బీహార్లో కావచ్చు కులగలను చేపట్టి అక్కడున్న బీసీ వర్గాలకు న్యాయం చేసిన విధంగా ఆంధ్రప్రదేశ్ తెలంగాణ రాష్ట్రాలలో కూడా బీసీ గనన చేపట్టి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు అంతేకాకుండా గత శాసనసభ ఎన్నికల్లో తూక్కగుడా సభలో కాంగ్రెస్. అధినేత సోనియాగాంధీ మల్లికార్జున కార్గి రాహుల్ గాంధీ ప్రియాంక గాంధీ ప్రస్తుత తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన బీసీ కుల గణన చేపడతామని హామీ ఇచ్చారని అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ హామీని నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. అంబేద్కర్ చెప్పిన విధంగా అన్ని వర్గాలకు న్యాయం జరిగినప్పుడే ఆ రాష్ట్రం ఆదేశం అభివృద్ధి పథంలో ముందుకు వెళ్తుందని ఆ బాటలోనే ప్రస్తుత నాయకులు పనిచేయాలని కోరారు. లేనియెడల కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై అన్ని వర్గాలను కలుపుకొని బహుజనులు బిసి వర్గీయులు వెనుకబడిన తరగతుల కులాలన్నిటినీ ఏకంచేసి పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని అన్నారు.



## కష్టపడి చదివి లక్ష్యాలను నెరవేర్చుకోవాలి ఎమ్మెల్యే కేపీ. వివేకానంద

కుత్బుల్లాపూర్ వాయిస్ టుడే (జనవరి 15) : చిన్ననాటి నుంచి తండ్రి కష్టాన్ని చూసి ఎలాగైనా కష్టపడి చదివి కన్న తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలనే దృడనిశ్చయంతో మొదటి ప్రయత్నంలోనే ఛార్టర్డ్ అకౌంటెంట్ ఉత్తీర్ణత సాధించిన 128- చింతల్ డివిజన్ వివేకానంద నగర్ కు చెందిన దీపక్ సింగ్ ను కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద సోమవారం కుత్బుల్లాపూర్ లోని వారి నివాసం నందు అభినందించారు. అయితే సి.ఏ. ఉత్తీర్ణత సాధించిన దీపక్ సింగ్ తండ్రి సత్యేంద్ర సింగ్ హోటల్ మేనేజ్మెంట్ చేస్తూ జీవనం కొనసాగిస్తాడు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేపీ.వివేకానంద మాట్లాడుతూ పిల్లలు చిన్ననాటి నుంచే లక్ష్యాలను ఏర్పాటు చేసుకొని పట్టుదలతో చదివి లక్ష్యాలను సాధించి కన్న తల్లిదండ్రులకు, పుట్టిన ఊరికి పేరు తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో బిపిన్ కుమార్ సింగ్, విశ్వేశ్వర్ రావు తదితరులు పాల్గొన్నారు.




## సంక్రాంతి కానుకలు అందించిన సికింద్రాబాద్ డిస్టిక్ ప్రెసిడెంట్ అనిల్ కుమార్

జూబ్లీహిల్స్ జనవరి 15 (వాయిస్ టుడే) మకర సంక్రాంతి పండుగ సందర్భంగా యూసఫ్ గూడా లోని సంక్రాత్రి పండుగ సందర్భంగా నిరుపేద ప్రజలకు సికింద్రాబాద్ డిస్ట్రిక్ట్ ప్రెసిడెంట్ అనిల్ కుమార్ ఆధ్వర్యంలో కానుకలు అందజేసిన మరియు అసదుద్దీన్ ఈ కార్యక్రమంలో అజరుద్దీన్ ఆదేశాల మేరకు కాంగ్రెస్ సీనియర్ లీడర్ ఫెరోస్ ఖాన్ కార్యక్రమం నిర్వహించారు...ముఖ్య అతిథిగా పాల్గొన్న కాంగ్రెస్ సీనియర్ లీడర్స్ భవాని శంకర్ టిపిసిసి జనరల్ సెక్రటరీ. ఫహీం. కాంగ్రెస్ సీనియర్ లీడర్స్ భవాని శంకర్ సుల్తాన్ ఇబ్రహీం ఇతర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## స్వచ్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా ఆలయాన్ని శుద్ధి చేసిన ఎమ్మెల్యే రామారావు పటేల్

నిర్మల్ జిల్లా వాయిస్ టుడే ప్రతినిధి 15: నిర్మల్ జిల్లా భైంసా పట్టణంలో స్థానిక బిజెపి ఎమ్మెల్యే రామారావు పటేల్ పాండ్రిగల్లి లో మహదేవ్ ఆలయాన్ని శుభ్రం చేశారు. ఈ మేరకు ప్రతి ఒక్కరు ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని భారతదేశాన్ని వ్యాధి రహిత దేశంగా తయారు చేయడమే లక్ష్యంగా ప్రధాని మోదీ ఈ కార్యక్రమాన్ని శ్రీకారం చుట్టారని ప్రతి భారతీయుడు భాగస్వామ్యం అవ్వాలని కోరారు ఈనెల 22న అయోధ్యలో బాలరాముడి ప్రాణ ప్రతిష్ట జరుగుతున్నందున అయోధ్య రామ మందిరం నుండి వచ్చిన శ్రీరాముల వారి ఇంటింటికి వితరణ చేశారు ఇందులో భాగంగా రాజేష్ బాబు మాజీ మున్సిపల్ చైర్మన్ గంగాధర్ పట్టణ అధ్యక్షుడు మల్లేష్ గల్లి కౌన్సిలర్ గాలి రవి బిజెపి కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా మాయావతి జన్మదిన వేడుక

కాగజ్‌నగర్,జనవరి15,(వాయిస్ టుడే) :కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్ నగర్ మండలంలోని బీఎస్పీ పార్టీ అధ్యక్షుడు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఇంటి వద్ద మాయావతి 68వ జన్మదిన వేడుకల సోమవారం రోజున ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో 99 శాతం పేద వర్గాల సంక్షేమం,అభివృద్ధి కోసం రాజకీయం చేసిన మాయావతి యుపి లో 4 సార్లు ముఖ్యమంత్రిగా కొనసాగారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బీఎస్పీ నాయకులు గణపతి,అర్షద్ ,పార్టీ నాయకులు తదితరులున్నారు.

వాయిస్ టుడే
జనగాత్రం - మననేత్రం
హైదరాబాద్
మంగళవారం, 16 జనవరి, 2024

# 15 జనవరి 2024 నుండి 14 ఫిబ్రవరి 2024 వరకు రోడ్డు భద్రతా మాసోత్సవాలు



## శ్రీ సీతారామ ఆంజనేయస్వామి దేవాలయంలో సప్త కళ్యాణ మహోత్సవాలు

**ఆలయ అర్చకులు గుండి శ్రీనివాస్ చార్యులు,**

**ఆవుపురం రామ శర్మ, ప్రవీణ్ కుమార్ శర్మ**

కామారెడ్డి జిల్లా ప్రతినిధి, (వాయిస్ టుడే) కామారెడ్డి మున్సిపల్ పరిధిలోని 39 వ వార్డు వివేకానంద కాలనీ శ్రీ సీతారామ ఆంజనేయస్వామి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు శ్రీనివాస్ చార్యులు మాట్లాడుతూ సప్త కళ్యాణ మహోత్సవాలు పార్వతీ పరమేశ్వరుల కళ్యాణ మహోత్సవం, తులసి దామోదర కళ్యాణోత్సవం, లక్ష్మీనారాయణ కళ్యాణ మహోత్సవం, శ్రీ భూదేవి శ్రీదేవి కళ్యాణ మహోత్సవం, శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం, శ్రీసిద్ధి బుద్ధి సైతా కళ్యాణ మహోత్సవం , శ్రీకృష్ణ గోదా కళ్యాణ మహోత్సవం నిర్వహించడం జరిగిందని తెలిపారు, వంశీకృష్ణ శర్మ ఆధ్వర్యంలో 155 సుహాసినిచే పూజలు నిర్వహించామని తెలిపారు, భక్తులు పెద్ద సంఖ్యలో కళ్యాణ మహోత్సవంలో పాల్గొనడం జరిగిందని తెలిపారు.

## గంజాయి నూనె అమ్ముతున్న నిందితులను పట్టుకున్న పోలీసులు



కామారెడ్డి జిల్లా ప్రతినిధి (వాయిస్ టుడే) గంజాయి నూనె అమ్ముతున్న ఇద్దరిని పట్టుకొని అరెస్టు చేసి రిమాండ్కు తరలించినట్లు దేవునిపల్లి ఎస్సై రాజు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆదివారం సాయంకాలం క్యాసం పల్లి గ్రామ శివారులో గల ఓపెన్ ప్లేస్ లో గంజాయమ్ముతున్నారని నమ్మదగిన సమాచారం తెలియగా తన సిబ్బందితో కలిసి అక్కడికి వెళ్లి అక్కడ ఉన్న ఏడుగురిని పట్టుకొని విచారించగా వారి వద్ద 190 గ్రాముల గంజాయి నుండి తీసిన నూనె దొరికిందన్నారు. ఇద్దరు వ్యక్తులు తమ యొక్క స్వలాభం కొరకు అరకు నుండి గంజాయి ఆయిల్ ను తక్కువ ధరకు కొనుక్కొని వచ్చి అట్టి దానిని ఇక్కడున్న యువకులకు అధిక ధరకు అమ్మి డబ్బులు సొమ్ము చేసుకుంటున్నారని తెలియడంతో ఇందులో భాగంగానే ఆదివారం ఈ ఇద్దరు అక్కడున్న మిగతా ఐదుగురికి ఇట్టి గంజాయి ఆయిల్ ను అమ్ముతుండగా తాము చక్క చక్కని వ్యవహరించి పట్టుకొని కేసు నమోదు చేసి జైలుకు పంపించామన్నారు. మీరు వద్ద రెండు కార్లు, ఒక మోటార్ సైకిల్, రెండు స్కూటీలు, 7 మొబైల్ ఫోన్లు, 190 గ్రాముల గంజాయి నుంచి తీసిన నూనెను స్వాధీన పరచుకొన్నమన్నరు. ఇట్టి స్వాధీనపరచుకున్నటువంటి నూనె యొక్క విలువ సుమారుగా 97,500/- రూపాయలు ఉంటుందని పేర్కొన్నారు.



## హసన్ పల్లి గ్రామంలో ముగ్గుల పోటీలు

కామారెడ్డి బ్యూరో జనవరి15 వాయిస్ టుడే: కామారెడ్డి మొహమ్మద్ నగర్ మండలంలోని హసన్ పల్లి గ్రామంలో సంక్రాంతి సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిఖిల్ సొంత డబ్బులతో ముగ్గుల పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా గెలుపొందిన వారికి మొదటి బహుమతి సుంకి స్వాతి 3000, రెండవ బహుమతి మేకల వినోద 2000 మెమోరండం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ జెడ్పిటిసి జయప్రదప్, ఎస్ ఐ రాజు చేతులమీదుగా అందజేశారు,ఈ కార్యక్రమానికి ముందుండి నడిపించిన నిఖిల్ సొంత డబ్బులతో సంక్రాంతి సందర్భంగా ముగ్గుల పోటీలు నిర్వహించినందుకు నిఖిల్ కు ప్రోత్సహించారు. యువతకు ముందుండి ఇలాంటి సేవా కార్యక్రమాలు మరెన్నో నిర్వహించి సేవలందించాలని అన్నారు, ఈ కార్యక్రమానికి విచ్చేసిన మాజీ జెడ్పిటిసి జయ ప్రదీప్, ఎస్ ఐ రాజు కు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు యూత్ సభ్యులు శాలువాతో మెమోరాండంతో ఘనంగా తస్కరించారు, ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు వెంక గౌడ్, వెంకట్ రాములు ,మంగలి రాములు హరిన్, లక్ష్మణ్ ,గుల నారాయణ ,బంజ ఆగమప్పా,మొగులయ్య, గరబోయిన సాయిరాం, ఉపాధ్యాయులు శ్రీధర్ జోషి,తదితరులు ఉన్నారు

### - భారతదేశంలో ప్రతి నిమిషానికి ఒక రోడ్డు ప్రమాదం, ప్రతి నాలుగు నిమిషాలకి ఒక రోడ్డు ప్రమాదం వల్ల మరణం సంభవిస్తుంది: డాక్టర్ డి టి ఓ వాణి..

కామారెడ్డి బ్యూరో జనవరి 15 వాయిస్ టుడే: రోడ్డు భద్రతా మాసోత్సవాలు 15 జనవరి 2024 నుండి 14 ఫిబ్రవరి 2024 వరకు నిర్వహించడం జరుగుతుందని, భారతదేశంలో ప్రతి నిమిషానికి ఒక రోడ్డు ప్రమాదం, ప్రతి నాలుగు నిమిషాలకి ఒక రోడ్డు ప్రమాదం తొ వ మరణం సంభవిస్తుంది.. డాక్టర్ డి టి ఓ వాణి అన్నారు. అమె ఈ సందర్భంగా అమె మాట్లాడుతూ, కామారెడ్డి జిల్లాలోని బిక్కనూరు టోల్ ప్లాజా వద్ద రహదారి భద్రతా కార్యక్రమం నిర్వహించి,వాహనదారులకు రహదారి భద్రతా అవగాహన కల్పించామని, భారతదేశంలో ప్రతి నిమిషానికి ఒక రోడ్డు ప్రమాదం మరియు ప్రతి నాలుగు నిమిషాలకి ఒక రోడ్డు ప్రమాదం వల్ల మరణం సంభవిస్తున్నారు.

చాలాసార్లు రోడ్డు యూజర్స్ యొక్క నిర్లక్ష్యమే రోడ్డు ప్రమాదాలను కలిగిస్తుంది .అధిక వేగంతో ప్రయాణించే వాహనం ప్రమాద సమయంలో ఎక్కువ ప్రభావానికి గురి అవుతుంది. కావున పరిమిత వేగంతో ప్రయాణించండి.తాగి డ్రైవింగ్ చేయడం, ఆల్కహాల్తో పాటు చాలా డ్రగ్స్ మరియు కొన్ని మందులు కూడా డ్రైవింగ్ పై ప్రభావం చూపిస్తాయి.

దాంతోపాటు రెడ్ లైట్ ఉన్నప్పుడే దాటడం, డ్రైవింగ్ చేస్తూ స్టీరియో రేడియో సర్దుబాటు చేయడం, రోడ్డుపై జంతువులు వలన, అతివేగం మరియు నిర్లక్ష్యంగా డ్రైవ్ చేయడం, రోడ్డు




భద్రతా నియమాల ఉల్లంఘన, రోడ్డు భద్రతా చిహ్నాలను అర్థం చేసుకోవడంలో వైఫల్యం, అలసట,నిద్రలేమి వంటివి రోడ్డు ప్రమాదానికి కారణం అవుతున్నాయి. సీటు బెల్టు మరియు హెల్మెట్ వంటి భద్రతా సాధనాలను వాడడం, పరిమిత వేగంలోనే వాహనం నడపడం లేన్ డ్రైవింగ్ విధానాన్ని అనుసరించడం. ఎక్కువగాప్రజా రవాణా వ్యవస్థను ఉపయోగించుకోవడం వల్ల రోడ్డు ప్రమాదాలను నివారించవచ్చు, కావున రోడ్డును ఉపయోగించే ప్రతి ఒక్కరూ పాదాచార్లతో సహా, రోడ్డు భద్రతా నియమాలు తూచా తప్పకుండా పాటించి,తమ స్వీయ రక్షణతో పాటు ఎదుటివారి ప్రాణాలను కాపాడాలని కోరుకుంటున్నాను.నెల రోజులు రోడ్డు భద్రతా మాస ఉత్సవాల సందర్భంగా జిల్లా అంతట అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయడం జరుగుతుంది.ఈ 2024వ సంవత్సరం మన జిల్లాని యాక్సిడెంట్ ఫ్రీ జిల్లాగా చేసేందుకు ప్రతి ఒక్కరూ విధిగా రహదారి భద్రతా నియమాలు పాటించాలన్నారు.



## సతీ సమేతంగా స్వామి వారి సేవలో ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి

ఘట్కేసర్, జనవరి 15 (వాయిస్ టుడే) : సంక్రాంతి పండుగ సందర్భంగా మాజీ మంత్రి, మేడ్చల్ నియోజకవర్గం శాసనసభ్యులు చామకూర మల్లారెడ్డి, పోచారం మున్సిపల్ పరిధిలోని యంనం పెట్ బునీల సమేత రంగనాయక స్వామి, వెంకటేశ్వర స్వామి ఆలయంలో సతి సామెతంగా ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి వారిని దర్శనం చేసుకొవడం జరిగింది.

## బోయినపల్లి ఎస్ఐగా శ్రీకాంత్



వాయిస్ టుడే ప్రతినిధి బోయినపల్లి జనవరి 15: బోయినపల్లి మండలం స్థానిక పోలీస్ స్టేషన్ లో సోమవారం నూతన ఎస్సైగా శ్రీకాంత్ బాధ్యతలు తీసుకున్నారు. గతంలో పనిచేసిన ఎస్సై మహేందర్ ను వీఆర్ కు అటాచ్ చేశారు. ఎస్పి అఖిల్ మహాజన్ 2020 బ్యాచ్ కు చెందిన ఎస్సై శ్రీకాంత్ కు బోయినపల్లిలో పోస్టింగ్ ఇవ్వడంతో ఆయన బాధ్యతలు చేపట్టారు. ఆయన మాట్లాడుతూ మండలంలో శాంతిభద్రతల పరిరక్షణకు అందరూ కృషి చేయాలని సమస్యలు ఉంటే నేరుగా వచ్చి కలవవచ్చని ఎస్సై శ్రీకాంత్ తెలిపారు.

## కన్నుల పండుగా ఎడ్ల బండ్లతో సంక్రాంతి వేడుకలు...!

### ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్...



పెద్దపల్లి జిల్లా: జనవరి. 15 (వాయిస్ టుడే) గోదావరిఖని: పుట్నూరు, జయ్యారం లో అంబరాన్నంటిన సంక్రాంతి సంబరాలు- సతీ సమేతంగా పాల్గొన్న ఎమ్మెల్యే దంపతుల

పాలకుర్తి మండలం పుట్నూరు, జయ్యారం గ్రామాలలో ఎంపిటిసి గంగాదారి రమేష్ ఆధ్వర్యంలో మకర సంక్రాంతి పండగ సందర్భంగా పుట్నూరు గ్రామం నుండి జయ్యారం వరకు 100 ఎడ్ల బండ్లతో చేపట్టిన సంక్రాంతి సమాహారం కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై ఎడ్ల బండి పై పగ్గాలు చేతబట్టిన ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ సతీ సమేతంగా హాజరై డప్పు దరువులతోని డీజే బాక్స్ లతోని ఎడ్ల బండి పై సవారి చేస్తూ పల్లె ప్రజలు కురిపిస్తున్న ప్రేమకు మంత్రముగ్ధులై అంగరంగ వైభవంగా ఎడ్ల బండి ర్యాలీ కార్యక్రమంలో స్వయంగా ఎడ్ల బండిని సవారి చేస్తూ ప్రజలందరికీ అభివాదం చేస్తూ శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్యే మక్కాన్సింగ్ మాట్లాడుతూ.. సంక్రాంతి పండుగ వేడుకలు పుట్నూరు, జయ్యారం గ్రామ ప్రజల మధ్య జరుపుకోవడం చాలా చాలా సంతోషంగా ఉందని నన్ను మీలో ఒక్కడిగా భావించి మీ మధ్యన పండుగ జరుపుకోవడం అలాగే మాపై కురిపిస్తున్న మీ ప్రేమాభిమానాలు వెలకట్టలేనివని సంక్రాంతి పండగ అయినా ఎలాంటి పండుగ అయినా పల్లె ప్రజల తర్వాతనే ఎవరైనా అని పల్లె ప్రజలే పండుగలను ఒక వేడుకలాగా జరుపుకుంటారని అలాంటి వేడుకల్లో ఈ సంక్రాంతి పర్వదినాన మీ మధ్య పాల్గొనడం నా పూర్వజన్మ సుకృతంగా భావిస్తూ ఈ కార్యక్రమానికి ఆహ్వానించినందుకు మీకు కృతజ్ఞుడనై ఉంటానని మీతో సంతోషమే కాదు కష్టసుఖాలలో కూడా భాగస్వామిగా ఉంటానని మీ ఆధారాభిమానాలను పొందడంచాలా గర్వంగా ఉందని ఈ సందర్భంగా మాట్లాడడం జరిగినది.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ముక్కెర శ్రీనివాస్ అలాగే పుట్నూరు, జయ్యారం గ్రామాల ప్రముఖ నాయకులతో పాటు యువకులు ఆయా విభాగాల అధ్యక్షులు మహిళలు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# అంతర్జాతీయ గజదొంగను పట్టుకున్న వన్ టౌన్ పోలీసులు!

పెద్దపల్లి జిల్లా: జనవరి 15 (వాయిస్ టుడే) గోదావరిఖని: 33 సంవత్సరాలుగా దొంగతనాలు. పలు, జిల్లాలో కేసులు.. అంతర్ జిల్లాల గజదొంగను అరెస్టు చేసి 25 తులాల (సిల్వర్) వెండి ఆభరణాలను స్వాధీనం చేసుకున్న గోదావరిఖని వన్ టౌన్ పోలీసులు గోదావరిఖని పారిశ్రామిక ప్రాంతంలో ఇటీవల దొంగతనాలకు పాల్పడిన అంతర్ జిల్లాల గజ దొంగ షేక్ సలీం అలియాస్ ఉస్మాన్ అలియాస్ అస్లాం అలియాస్ జగన్, తండ్రి: రహమాన్, వయసు: నివాసము:అమ్మక్కపేట, మం ఇబ్రహీంపట్నం, జిల్లా: జగిత్యాలను ఈ రోజు తేది: 15-01-2024 సోమవారం గోదావరిఖని లక్ష్మీనగర్లో అరెస్టు చేశాము.

గత 33సంవత్సరాల నుండి ఇట్టి గజదొంగ తెలంగాణ రాష్ట్రంలో చాలా ప్రాంతాల్లో దొంగతనాలకు పాల్పడి రాష్ట్రంలోని దాదాపు అన్నీ జైళ్లకు వెళ్లాడు. ఇటీవల గోదావరిఖని పారిశ్రామిక ప్రాంతంలోని మార్కండేయకాలనీ, ఎల్బీనగర్, రమేష్ నగర్ ప్రాంతాల్లో సైతం దొంగతనాలకు పాల్పడ్డాడు. వరుస దొంగతనాలను సాంకేతిక



ఆధారాలు, దొంగతనాల తీరు, ఇతర ఆధారాలతో దొంగతనాలకు పాల్పడింది. అంతర్ జిల్లాల గజ దొంగ షేక్ సలీం అలియాస్ ఉస్మాన్ అలియాస్ అస్లాం అలియాస్ జగన్ చేసినట్టుగా గుర్తించాము. దీనిపై గోదావరిఖని వన్ టౌన్ పట్టణ సీఐ లు ప్రమోద్ రావు ప్రసాద్ రావు ఆధ్వర్యంలో ప్రత్యేక క్రైమ్ టీమును ఏర్పాటు చేసి వారికి తగు సలహాలు, సూచనలు చెబుతూ అట్టి దొంగను చాకచక్యంగా పట్టుకున్నాము. అతని వద్ద నుంచి 25 తులాల సిల్వర్ వెండి ఆభరణాలు స్వాధీనం చేసుకోవడం జరిగింది. ఉస్మాన్ పండుగ సమయాల్లో ప్రజలు ఇళ్లకు తాళం వేసి ఊర్లకు వెళ్లిన సమయంలో అట్టి ఇండ్లను టార్గెట్గా చేసుకుని దొంగ తనాలకు పాల్పడేవాడు. ఈ సంవత్సరం కూడా సంక్రాంతి పండుగ సందర్భంగా గోదావరిఖని పారిశ్రామిక ప్రాంతంలో తాళాలు వేసిన ఇండ్ల వద్ద రెక్కి నిర్వహించి దొంగతనాలకు పాల్పడ్డాడు. తెలంగాణ రాష్ట్రంలో కాజిపేట, జిడిమెట్ల, నిజామాబాద్, భాన్సువాడ, కరీంనగర్, మంచిర్యాల, హైదరాబాద్ మొదలగు పట్టణాల్లో దొంగతనాలు చేశాడు. ఇతన్ని వివిధ పోలీస్ స్టేషన్లలో అరెస్టు చేసి వరంగల్, చర్లపల్లి, చంచల్గూడ, నిజామాబాద్, వరంగల్, కరీంనగర్, ఆదిలాబాద్ జైళ్లలో ఉస్మాన్ జైలు జీవితం గడిపాడు. గతంలో ఇతనిపై పీడీ యాక్టు కూడా నమోదు చేయడం జరిగింది. అయినా కూడా ఉస్మాన్ తన ప్రవర్తన మార్చుకోకుండా యధావిధిగా దొంగతనాలకు పాల్పడుతున్నాడు. ఇట్టి అంతర్ జిల్లాల గజదొంగను పట్టుకోవడంలో గోదావరిఖని వన్టైన్ పోలీసులు, క్రైమ్ టీమ్ ఎస్ఐఐ సమ్మయ్య, ఏఎస్ఐఐ యూ మల్లయ్య, కానిస్టేబుళ్లు తీట్ల శ్రీనివాస్, గోపతి వెంకటేష్లు ప్రతిభ కనబరిచినందున పోలీస్ సిబ్బందికనీ అభినందించారు. గజదొంగను పట్టుకోవడంలో ప్రతిభకనరిచిన క్రైమ్ టీమ్కు శాఖపరంగా రివార్డుకు రెఫర్ కూడా చేయడం జరుగుతుంది. ఇట్టి గజ దొంగపై దర్యాప్తు చేస్తున్నాము.